# శ్రద్ధాంజలి

- రాధికా శాస్త్రి, Upper Maciungie,PA.

నాభాష కడు గొప్పది,
నాజాతి కడు దొడ్డది,
పొట్టకోసం నేనీ మెరకకు వచ్చాను
అయినా పోయిందేమీ లేదు
అంటూ శంఖారావం చేశాడొకడు
సుమారు రెండు దశాబ్దాలక్రితం.

తెలుగు హృదయాలు మార్మోగాయి.
పదండి ముందుకు అంటూ తానే
నాయకుడై నడిపించాడొకడు
తెలుగులో తియ్యదనం అందరికీ
పంచాలని తపన పడ్డాడొకడు
ఆ తపన, తపస్సుల ఫలితమే
నేడందరూ  ఖండఖండాంతరాల
కొనియాడే మన తెలుగు జ్యోతి .

తెలుగు కళాసమితికి వెన్నెముకై నిల్చి
తెలుగుల సంగీత సాహిత్య పిపాసకు
చేయూతనిచ్చి నిల్చాడొకడు
ఈ దేశం వచ్చే ప్రతి తెలుగు కళాభారతికీ
న్యూజెర్సీలో కిడాంబి వేసే ఆమోదముద్ర
కెనడీ ఎయిర్ పోర్టులో entry ముద్ర

అనేక ఒడుదుడుకులు తట్టుకుంటూ
తెలుగు కళాసమితి మాసపత్రిక
"తెలుగు జ్యోతి" పేరిట నడిపించాడొకడు
తానే సంపాదకత్వం వహించి
కడు సమర్థతతో, పటుత్వంతో
పట్టుదలతో సమిష్టి కృషితో
వెలువడే మన "జ్యోతి" -

దేశవిదేశాల్లో, అమెరికా తెలుగుల
కీర్తి, ప్రతిష్ఠల వెలుగు వెదజల్లే
మహోన్నత పతాకం  - కిడాంబి బిడ్డ.

ఇద్దరు బిడ్డలకు జనకుడీతడు
ఒకర్ ఉషగా తన కన్నుల విందైతే,
జ్యోతిగా ఉయ్యాలలూగింది
  - మరొక మానస పుత్రి.

ఆ తెలుగు జ్యోతి వెలుగు
నేడస్తమించింది.
" అయినా పోయిందేమీలేదు,
జ్యోతి పునాది బహుగట్టిది
అది ప్రజ్వలించే నిరంతర జ్యోతి  -
పదికాలాల పాటు ప్రజ్వలిస్తూంటుంది" -
అంటూ దీవిస్తాడొకడు దివినుండి -
అతడే తెలుగు తల్లి ముద్దు బిడ్డ
శ్రీ కిడాంబి రఘునాథనే కడు దొడ్డ వ్యక్తి.